ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G),
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

గాయత్రి
# వార్తలు
జాతీయ తెలుగు దినపత్రిక
Registered No : APTEL/25/A1201



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 24-9-2025 సంపుటి : 1 సంచిక :101 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## గాజాపై రాత్రంతా ఆగని దాడులు

పలువురు చిన్నారులు సహా 55 మంది మృతి

గాజా నగరంపై రాత్రంతా ఇజ్రాయెల్ ఆర్మీ వైమానిక దాడులను ఆపకుండా కొనసాగించింది.



కైరో: గాజా నగరంపై రాత్రంతా ఇజ్రాయెల్ ఆర్మీ వైమానిక దాడులను ఆపకుండా కొనసాగించింది. గాజా వ్యాప్తంగా జరిగిన దాడుల్లో చిన్నారులు సహా 55 మంది చనిపోయారు. మిగతా 2లో

## ఏఐ తో కస్టమర్ సర్వీస్ ఉద్యోగాలకు ముప్పు

కృత్రిమ మేధ(ఏఐ)తో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగరంగంలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ అన్నారు.



కృత్రిమ మేధ(ఏఐ)తో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగరంగంలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ అన్నారు.అందులోనూ ప్రోగ్రామింగ్, మిగతా 2లో

## ఢాకాలో డెంగ్యూ దడ.. ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాలు

బంగ్లాదేశ్‌ను డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తోంది. దేశవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్న కేసులు, మరణాలు సంఖ్య ప్రభుత్వానికి దడ పుట్టిస్తోంది.



ఢాకా: బంగ్లాదేశ్‌ను డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తోంది. దేశవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్న కేసులు, మరణాలు సంఖ్య ప్రభుత్వానికి దడ పుట్టిస్తోంది. దేశంలో డెంగ్యూ కారణంగా ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాల సంఖ్య నమోదైంది. దీర్ఘకాలిక రుతుపవన మిగతా 2లో

## 'ఆ మరణానికి కల్తీ లిక్కరే కారణమని మా అనుమానం'



- అచ్చంపేటలో ఓ వ్యక్తి మృతి చెందడం వెనుక కల్తీ మద్యం కారణం అయ్యి ఉండొచ్చని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అనుమానం వ్యక్తం చేశారు.
- అచ్చంపేటలో మరణంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
- ' అచ్చంపేట మరణం దురదృష్టకరం. బెల్ట్ షాపులో లిక్కర్ తాగిన తర్వాత వాందులు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

అచ్చంపేటలో ఓ వ్యక్తి మృతి చెందడం వెనుక కల్తీ మద్యం కారణం అయ్యి ఉండొచ్చని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అనుమానం వ్యక్తం చేశారు. అచ్చంపేటలో మరణంపై పూర్తి స్థాయిలో మిగతా 2లో

## క్వాంటమ్ టెక్నాలజీపై

# మరింత దృష్టి

**ఏపీలో సేవలు మరింత సులభతరం**

**వాట్సప్ గవర్నెన్స్ ను తీసుకు వచ్చాం..**

**క్వాంటం టెక్నాలజీపై దృష్టి పెడుతున్నాం..**

**విశాఖలో జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో చంద్రబాబు**

కొత్త జీఎస్టీ వల్ల రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల ప్రయోజనం: సీఎం చంద్రబాబు

సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు.

డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు.

"సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు.

ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు.

సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముంది.

ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి.

ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది

నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది.

తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది.

ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే.



ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం" అని చంద్రబాబు తెలిపారు

సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. మిగతా 2లో

## వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేపట్టిందట'



- జీఎస్టీపై మోదీవి జిత్తులమారి వేషాలు: షర్మిల
- దేశంలో నేటి నుంచి జీఎస్టీ 2.0 అమలు
- మోదీ ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు
- 8 ఏళ్లలో రూ.55 లక్షల కోట్లకు పైగా వసూలు చేశారని ఆరోపణ
- ఇప్పుడు ఇచ్చింది రూ.2.5 లక్షల కోట్ల ఉపశమనమేనని వ్యాఖ్య
- వంద ఎలుకలు తిన్న పిల్లితో మోదీ చర్యలను పోల్చిన షర్మిల
- బీజేపీవి బ్యాండ్-ఎయిడ్ రాజకీయాలని ఎద్దేవా మిగతా 2లో

## చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నాడు.. ప్రతిపక్ష హోదా చాక్లెట్ కాదు ఇవ్వడానికి.

**విజయవాడ దుర్గమ్మ దర్శనానికి 20లక్షల మంది వస్తారని అంచనా: మంత్రి అనిత**

అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అని అనాలని అందరికీ కల ఉంటుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.

కానీ జగన్ పుణ్యమా అని వైసీపీ నంచి గెలిచిన ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుందని వ్యాఖ్యానించారు.



అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అని అనాలని అందరికీ కల ఉంటుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కానీ జగన్ పుణ్యమా అని వైసీపీ నంచి గెలిచిన ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వెళ్లే అవకాశం ఎమ్మెల్యేలకు మిగతా 2లో

## బీహార్ ఎన్నికల ప్రచారంలోకి ప్రియాంక గాంధీ



26న మోతిహరిలో తొలి ర్యాలీతో ప్రారంభం

బీజేపీ-ఎన్డీయే కూటమికి కంచుకోట అయిన ప్రాంతంలో సభ

అంతకుముందే పట్నాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కీలక సమావేశం

హాజరుకానున్న ఖర్గే, రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలు

ఈసారి తక్కువ సీట్లలోనే పోటీ చేసే యోచనలో కాంగ్రెస్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. మిగతా 2లో

## ఇదొక విప్లవాత్మకమైన అడుగు

**కుయ్.. కుయ్.. మూగబోతోంది: వైఎస్ జగన్**

కొత్త జీఎస్టీ శ్లాబులపై స్పందించిన మాజీ సీఎం వైఎస్ జగన్

పన్నుల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక పరిణామం ప్రశంస

సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందని వ్యాఖ్య

ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరాలని ఆశాభావం

ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడి



దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ మిగతా 2లో

## హెచ్-1బి వీసా ఫీజు పెంపు ఆందోళనకరం



- అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (సుమారు 1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచే నిర్ణయంపై రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు.
- ఇండో-అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉందదని... ఒకేసారి ఇంత భారీగా ఫీజు పెంపు చేయడం మన యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2లో

## హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుంది..

# పెద్దల ఇళ్లకు వెళ్లదు

**సెలవు దినాల్లో కూల్చివేతలపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని ఆరోపణ**

**బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతోందన్న కేటీఆర్**

మంత్రులు, పెద్దల నిర్మాణాలను వదిలేశారని విమర్శ

కూల్చేసిన కార్యకర్త ఇంటిని తిరిగి కట్టిస్తానని హామీ

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు.


హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.

'భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది.

ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది.

నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చి వేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక మిగతా 2లో



జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన తాజా పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "పేదల ఇళ్లను రేవంత్ రెడ్డి ఆదివారం ఎందుకు కూల్చివేస్తున్నారు?. గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు చేయవద్దని స్పష్టంగా చెప్పింది.

## అక్రమ లగ్జరీ కార్లపై బీఆర్ఎస్ పార్టీ నడుస్తుందా



- కేంద్ర మంత్రి బండి సంజయ్ .. బీఆర్ఎస్ పార్టీతో పాటు కేటీఆర్ పై లగ్జరీ కార్ స్కామ్ అంటూ కీలక ఆరోపణలు చేశారు.
- ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ వేదికగా కేటీఆర్ ను ప్రశ్నిస్తూ.. ట్వీట్ చేశారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ .. బీఆర్ఎస్ పార్టీతో పాటు కేటీఆర్ పై లగ్జరీ కార్ స్కామ్ అంటూ కీలక ఆరోపణలు చేశారు. మిగతా 2లో

గాయత్రి వార్తలు
జాతీయ తెలుగు దినపత్రిక
24-09-2025

# గాజాపై రాత్రంతా ఆగని దాడులు

ఒక్క గాజా నగరంలోనే 37 మంది అసువులు బాశారు. ఇక్కడి సబ్రా ప్రాంతంలోని నివాస భవనంపై జరిగిన దాడిలో కనీసం 25 మంది ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల్లో చిక్కుకున్న 17 మందిని కాపాడారని, మరో 50 మంది వరకు లోపలే చిక్కుకుని ఉంటారని ఆందోళన వ్యక్తమవుతోంది. శిథిలాల నుంచి ఆర్తనాదాలు వినిపిస్తున్నాయని, కాపాడేందుకు వెళ్లిన తమపై ఇజ్రాయెల్ డ్రోన్లు కాల్పులు జరుపుతున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటనలో బాధితులంతా డోఘ్‌ముష్ కుటుంబీకులేనని చెప్పారు. కాగా, తమ దాడిలో మాజెద్ అబూ సెల్మియా అనే హమాస్ సాయుధ విభాగానికి చెందిన స్నైపర్ చనిపోయాడని ఇజ్రాయెల్ ఆర్మీ చేసిన ప్రకటనను ఆయన సోదరుడు, షిఫా ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అబూ సెల్మియా ఖండించారు. 57 వయస్సున్న తన సోదరుడు హై బీపీ, డయాబెటిస్, దృష్టి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. అతడు స్నైపర్ కానే కాదని, ఇజ్రాయెల్ చెప్పేదంతా కట్టుకథేనని కొట్టిపారేశారు. అదేవిధంగా, ఇజ్రాయెల్ దాడుల్లో షిఫా ఆస్పత్రి నర్సుతోపాటు ఆయన భార్య, ముగ్గురు పిల్లలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు సిబ్బంది తెలిపారు. గాజా ప్రాంతంపై ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులపై పోప్ లియో స్పందించారు.గాజాలోని పాలస్తీనియన్లను తమ ఇళ్ల నుంచి బలవంతపు అజ్ఞాతంలోకి పంపిస్తోందంటూ వ్యాఖ్యానించారు. హింస, తీవ్ర ప్రతీకార చర్యల ఫలితంగా గాజా స్ట్రిప్‌కు భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. కాగా, పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు యూకే, కెనడా, ఆస్ట్రేలియా ఆదివారం ప్రకటించాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ సమావేశాల్లో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించే ప్రతిపాదనను ఆమోదించే అవకాశముంది.

# ఏఐ తో కస్టమర్ సర్వీస్ ఉద్యోగాలకు ముప్పు

కస్టమర్ సర్వీస్ ఉద్యోగాలే ముందుగా ప్రభావితమవుతాయని తెలిపారు. ఏఐతో ఎటువంటి ఉద్యోగాలు భర్తీ అవుతాయి, ఏ ఉద్యోగాల్లో మనుషులు తప్పనిసరి అనే విషయంపై తాజాగా 'ది టక్కర్ కార్ల్‌సన్' అనే షోలో ఆయన మాట్లాడారు.కంప్యూటర్ ప్రోగ్రామర్ భవిష్యత్తు ఎలా ఉంటుందో స్పష్టంగా చెప్పలేమని శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. రెండేళ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం ప్రోగ్రామర్ పాత్ర పూర్తిగా మారిందని తెలిపారు. ఇప్పుడు ఏఐతో ప్రోగ్రామర్లు తమ సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నారని చెప్పారు. ప్రాంప్ట్‌లు, ఆటోమేటెడ్ టూల్స్ వాడకంతో కోడింగ్ సులభమవుతున్నప్పటికీ.. దీని వల్ల ప్రోగ్రామర్లపై ఏమాత్రం ప్రభావం ఉంటుందో చెప్పడం కష్టమన్నారు. అయితే, ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ డిమాండ్ పెరుగుతున్నందున కొత్త అవకాశాలు కూడా వస్తాయని పేర్కొన్నారు.ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అందుబాటులో ఉన్న ఎక్కువ శాతం కస్టమర్ సపోర్ట్ ఉద్యోగాలు తప్పనిసరిగా ఏఐతో భర్తీ అవుతాయని, అవి మనుషులకంటే వేగంగా, క్రమబద్ధంగా సేవలు అందిస్తాయని శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు. అయితే సానుభూతి, సున్నితమైన సమాధానం, భరోసా ఇవ్వడం వంటి మానవీయ కోణం అవసరమయ్యే కస్టమర్ సర్వీస్‌లో మాత్రం మనుషుల పాత్ర కొనసాగుతుందని చెప్పారు. "నర్సుల ఉద్యోగాలు మాత్రం ఎప్పటికీ ప్రభావితం కావు. రోగులకు మానవీయ అనుబంధం తప్పనిసరి. రోబోట్ ఎంత బాగా సలహా ఇచ్చినా, నర్సు స్థానంలో మనిషే కావాలి" అని అన్నారు. భవిష్యత్తును ఎవరూ కచ్చితంగా ఊహించలేరని, ఏఐకి అధిక డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించాలని ఆయన చెప్పారు. మనుషుల్ని భర్తీ చేయలేని రంగాలను తెలుసుకోవాలన్నారు.

# ఢాకాలో డెంగ్యూ దడ.. ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాలు

పరిస్థితులు, దోమల విజృంభణ కారణంగా డెంగ్యూ వ్యాప్తి మరింత తీవ్రమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూను తరిమికొట్టవచ్చని వారు సూచిస్తున్నారు.బంగ్లాదేశ్‌లో డెంగ్యూ కారణంగా గడచిన 24 గంటల్లో 12 మంది మృతిచెందారు. రాజధాని ఢాకాలో కొత్తగా 700 కేసులు నమోదయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 179 డెంగ్యూ బారిన పడి మృతిచెందగా, 42 వేల మంది డెంగ్యూ బారిన పడ్డారని పేర్కొంది. అధిక సంఖ్యలో పిల్లలు డెంగ్యూ బారినపడి ఆస్పత్రులకు వస్తున్నారని వైద్యాధికారులు చెబుతున్నారు. బాధితులలో చాలామంది అధిక జ్వరం, దద్దుర్లు, తీవ్రమైన నిర్జలీకరణతో బాధపడుతున్నారు.

# 'ఆ మరణానికి కల్తీ లిక్కరే కారణమని మా అనుమానం'

దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ' అచ్చంపేట మరణం దురదృష్టకరం. బెల్ట్ షాపులో లిక్కర్ తాగిన తర్వాత వాందులు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు అవసరం. ఆ మరణానికి కల్తీ మద్యం సేవించడం కారణం కావొచ్చనేది మా అనుమానం. వైద్య సిబ్బందిపై నెట్టేసి, మసిపూసి మారేడు కాయ చేయడం మంచిది కాదు. హాస్పిటల్స్ ఉండాల్సిన డాక్టర్లు లేకపోతే చర్యలు తీసుకోవడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మరణానికి అసలు కారణం దాచే ప్రయత్నం మంచిది కాదు' అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కాగా, పల్నాడు జిల్లాలోని అచ్చంపేట ముస్లిం కాలనీకి చెందిన షేక్ మాదిపాడు నాగులును అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. అతన్ని అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయింది. అయితే అక్కడ సరైన వైద్యం అందక నాగులు మృతిచెందాడని ఒకవైపు ఆందోళన వ్యక్తమవుతున్న సమయంలోనే లిక్కర్ తాగిన తర్వాతే నాగులు వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యాడని స్థానికలు చెబుతున్నారు.

# వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేపట్టిందట'

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. "జీఎస్టీతోతో దోచింది కొండంత.. తగ్గింపు గోరంత. ఎనిమిది ఏళ్లలో మోడీ మోపిన గబ్బర్ సింగ్ ట్యాక్స్ భారం అక్షరాల రూ.55.44 లక్షల కోట్లు.. 2.O సంస్కరణల ముసుగులో తగ్గింపు విలువ కేవలం రూ.2.5లక్షల కోట్లు. "జీఎస్టీ పేరుతో చేసిన లోతైన గాయానికి అయింట్మెంట్ రాయాలని చూసే బీజేపీ బ్యాండ్ - ఎయిడ్ రాజకీయాలను దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరు."జీఎస్టీ పై మోడీవి జిత్తులమారి వేషాలు. ఇన్నాళ్లు పన్నుల మోత మోగించి, సామాన్యులను గుల్ల చేసి, ఇప్పుడేదో నవశకం ఆరంభమని, నవతరమని, ఆత్మనిర్భరత లాంటి శుద్ధపూస మాటలు మోడీ మాట్లాడుతుంటే.. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేపట్టిన సామెత నిజంగా గుర్తుకొస్తుంది. "జీఎస్టీ తాజా సంస్కరణలు బీజేపీ చేసిన ఆర్థిక గాయాలను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం కోసమే" అని నెట్టింట షర్మిల పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న జీఎస్టీ 2.%వా% సంస్కరణలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ తీరు "వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఉంది" అని ఘాటుగా విమర్శించారు. ఇన్నాళ్లు పన్నుల భారంతో సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, ఇప్పుడు సంస్కరణల పేరుతో కంటితుడుపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, గత 8 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 'గబ్బర్ సింగ్ ట్యాక్స్' రూపంలో ప్రజల నుంచి ఏకంగా రూ.55.44 లక్షల కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు.

# హెచ్-1బి వీసా ఫీజు పెంపు ఆందోళనకరం

అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (సుమారు 1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచే నిర్ణయంపై రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఇండో-అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉందదని... ఒకేసారి ఇంత భారీగా ఫీజు పెంపు చేయడం మన యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మన దేశం, ముఖ్యంగా తెలంగాణ ఐటీ వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడేలా భారత ప్రభుత్వం వెంటనే దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.

# అక్రమ లగ్జరీ కార్లపై బీఆర్ఎస్ పార్టీ నడుస్తుందా

ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ వేదికగా కేటీఆర్ ను ప్రశ్నిస్తూ.. ట్వీట్ చేశారు. అందులో "కార్ పార్టీ అక్రమంగా తెచ్చిన లగ్జరీ కార్లపై నడుస్తుందా? లగ్జరీ కార్ స్కాం నిందితుడు బసరత్ ఖాన్ దిగుమతి చేసిన ల్యాండ్ క్రూజర్ లో ట్విట్టర్ టిల్లు ఎందుకు తిరుగుతున్నాడు?ఆ కార్లు కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన కంపెనీల పేర్లతో ఎందుకు రిజిస్టర్ అయ్యాయని అనుమానం వ్యక్తం చేశాడు. అలాగే ఆ కారుకు మార్కెట్ ధర చెల్లించారా? లేక తక్కువగా చూపించి కొనుగోలు జరిగిందా? పేమెంట్లు బినామీ పేర్లతో చేశారా..?ఆ డబ్బు మొత్తం నకిలీ ఆదాయమా? లేక మనీలాండరింగ్ ద్వారా వచ్చిందా అంటూ అనేక ప్రశ్నలు లేవనెత్తారు.

# ప్రధాని ఇంటి ముందు కూడా గుంతలు

బెంగళూరు నగరంలోని అధ్వాన రోడ్లపై వెల్లువెత్తుతున్న విమర్శలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గట్టిగా తిప్పికొట్టారు. ఈ సమస్య ఒక్క బెంగళూరుకే పరిమితం కాదన్న ఆయన, దేశ రాజధాని ఢిల్లీని ఉదాహరణగా చూపించారు. నిన్న విలేకరులతో మాట్లాడుతూ "నిన్న నేను ఢిల్లీలో పర్యటించాను. ప్రధానమంత్రి నివాసం ఉండే రోడ్డులోనే ఎన్ని గుంతలు ఉన్నాయో మీడియా గమనించాలి" అని వ్యాఖ్యానించారు.రోడ్లపై గుంతలు ఉండటం దేశవ్యాప్త సమస్య అని, కానీ మీడియా మాత్రం కేవలం కర్ణాటకను లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. "దేశమంతటా ఇదే పరిస్థితి ఉంది. గతంలో బీజేపీ ప్రభుత్వం సరిగ్గా పనిచేసి ఉంటే రోడ్లు ఎందుకిలా ఉంటాయి?" అని ఆయన ప్రశ్నించారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ, తమ సిబ్బంది ప్రతిరోజూ వేలాది గుంతలను పూడ్చివేస్తూనే ఉన్నారని శివకుమార్ స్పష్టం చేశారు.టెక్ హబ్ అయిన బెంగళూరు 'గుంతల నగరంగా' మారిపోయిందంటూ ఇటీవల కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి విమర్శించిన విషయం తెలిసిందే. దీనికి తోడు, రోడ్లు సరిగా లేవనే కారణంతో 'బ్లాక్‌బక్' అనే లాజిస్టిక్స్ సంస్థ ఔటర్ రింగ్ రోడ్ నుంచి తమ కార్యకలాపాలను మార్చుకుంటామని ప్రకటించడంతో ఈ వివాదం మరింత ముదిరింది.

# క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి

డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముంది. ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి.ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే. ప్రపంచంలోని నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం" అని చంద్రబాబు తెలిపారుఏపీలో ప్రజా సేవలు సులభతరం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్‌ను తీసుకు వచ్చామని , సంజీవని వంటి అత్యాధునిక సేవలను ఇంటి వద్దకే తీసుకు వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. విశాఖలో 28వ ఈ గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్ ఫార్మేషన్ అనే థీమ్ తో సదస్సు నిర్వహించారు. కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా ఈ సదస్సు జరుపుతోంది. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, పౌరసేవలు, అగ్రి స్టాక్?వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఐటీ రంగం కొత్త మలుపు తీసుకోబోతోందనిఅన్నారు. తలసరి ఆదాయంలో మనవాళ్లే టాప్, ప్రపంచంలోనే ఎక్కువ సంపాదిస్తోంది తెలుగు వారే అని తెలిపారు.ఐటీలో హైదరాబాద్‌ను అగ్రగామిగా మార్చాం, నాలెడ్జ్ ఎకనామీనే మనల్ని నడిపించబోతోందని సీఎం తెలిపారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇవాళ అన్ని సేవలకు ప్రజలకు ఆన్?లైన్?లో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. పోటీ ప్రపంచంలో వినూత్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తాయన్నారు. సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్నయినా చేయవచ్చని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు దేశానికి ఉన్నాడని వ్యాఖ్యానించారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలను తీసుకు వచ్చారని తెలిపారు. క్వాంటం టెక్నాలజీపై మరింత దృష్టిపెడుతున్నామన్నారు. వాట్సప్?గవర్నెన్స్?తీసుకువచ్చామని తెలిపారు. ఐటీ రంగంలో భారతీయులకు చా లా నైపుణ్యం ఉందన్నారు. ఐటీ సంస్థలలో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే అని తెలిపారు. ప్రపంచంలో నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారత్?కు చెందిన వారే అన్నారు. నాలెడ్జ్?ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్?కు మేలు జరిగిందన్నారు.తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారిన పరిస్థితి అని వివరించారు. సాంకేతికత, మౌలిక సదుపాయాల కల్పనతో రూపురేఖలు మారాయని వివరించారు. ప్రముఖ సంస్థల సహకారంతో అమరావతిలో క్వాంటమ్?కంప్యూటింగ్?ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఐబీఎం, టీసీఎస్?వంటి సంస్థలు వస్తున్నాయన్నారు. స్టార్టప్?లకు కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక సేవలు ఇటి వద్దకు తీసుకువచ్చేలా సంజీవని సేవలు ఉంటాయన్నారు. ధనిక, పేద తేడా లేకుండా యూనివర్సల్?హెల్త్?పాలసీని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. హెల్త్? పాలసీ ద్వారా రూ.2.50 లక్షల చొప్పున నగదు రహిత సేవలు అందిస్తామన్నారు. ఎన్టీఆర్?వైద్య సేవ కింద పేదవారికి రూ.25 లక్షల వరకు చికిత్స ఉంటుందని సీఎం ప్రకటించారు.ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జీఎస్టీ 2.0కి సంబంధించి తెలుగులో విడుదల చేసిన జీవోల బుక్‌లెట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.సోమవారం నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ 2.0 నెక్స్‌జెన్ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని వాణిజ్య పన్నులశాఖ చీఫ్ కమిషనర్ బాబు తెలిపారు.

# హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుంది.. పెద్దల ఇళ్లకు వెళ్లదు

అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు.సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పింద న్నారు. కానీ సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు."భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటున్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై బుల్డోజర్లతో దాడులు చేస్తోందని, ఇది పూర్తిగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.గాజులరామారంలో నిన్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "హైకోర్టుకు సెలవు ఉన్న రోజు చూసి మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. ఈ హైడ్రా బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతుంది తప్ప, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పెద్దల జోలికి వెళ్లదు" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి వారు ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖంలలో నిర్మాణాలు చేసినా వాటిని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు.గాజులరామారంలో జరిగిన కూల్చివేతల్లో తమ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూడా పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇచ్చే పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. "గాజులరామారంలో ఇళ్లు కూల్చారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఇక ఆ పార్టీ సినిమా అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు. సెలవు దినాల్లో కూల్చివేతలు చేయొద్దని హైడ్రాకు హైకోర్టు స్పష్టంగా చెప్పిందని.. అయినా హైడ్రా ఆ ఆదేశాలను ఉల్లంఘించి ప్రవర్తిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన తాజా పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "పేదల ఇళ్లను రేవంత్ రెడ్డి ఆదివారం ఎందుకు కూల్చివేస్తున్నారు?. గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు చేయవద్దని స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ, గాజులరామారంలో కోర్టు సెలవు రోజు చూసుకొని మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. గాజులరామారంలో ఇళ్లు కూల్చివేశారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుంది.. పెద్దల ఇళ్లకు వెళ్లదు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు మంత్రులు పొంగులేటి, వివేక్ తదితరులు ప్రభుత్వ స్థలాల్లో, చెరువుల పైన ఇళ్లు కట్టినా వారిని కూల్చివేయలేదు.

# చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నాడు.. ప్రతిపక్ష హోదా చాక్లెట్ కాదు ఇవ్వడానికి.

జగన్ ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని వంగలపూడి అనిత తెలిపారు. ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదని ఆమె పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదాను ప్రజలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదా ఇచ్చే సీట్లు రాలేదు కాబట్టి పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా చాక్లెటో.. బిస్కెటో కాదని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో చంద్రబాబును అవమానిస్తే, ఆయన వాకౌట్ చేసి వెళ్లిపోయారని గుర్తుచేశారు. ఆ సమయంలో టీడీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లొద్దని చంద్రబాబు చెప్పలేదని అన్నారు.గత ప్రభుత్వంలో టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి పోరాటం చేశారని వంగలపూడి అనిత గుర్తుచేశారు. జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలను అయినా అసెంబ్లీకి పంపించాలని సూచించారు. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగలేదని.. ఉన్న మంది రాజీనామా చేసి వెళ్లినా నష్టమేమీ లేదన్నారు. ఉప ఎన్నికల్లో ఉన్నవాళ్లు కూడా ఓడిపోతారని స్పష్టం చేశారు. నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ నేడు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.దుర్గమ్మను ఏపీ మంత్రులు వంగలపూడి అనిత , ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారని.. 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు."గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ భక్తులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను" అని అనిత తెలిపారు.ఆయన స్పష్టం చేశారు. 2047లో దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలు ముగిసిన తర్వాతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకుంటారని రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... "సమీప భవిష్యత్తులో ప్రధానమంత్రి పదవికి ఎలాంటి ఖాళీ ఏర్పడదు. రాబోయే 2029, 2034, 2039, 2044 ఎన్నికల్లో కూడా నరేంద్ర మోదీయే మా పార్టీ తరపున ప్రధాని అభ్యర్థిగా ఉంటారు. 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు ముగిశాకే ఆయన రిటైర్ అవుతారు" అని తేల్చిచెప్పారు.1980 నుంచి తనకు మోదీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రాజ్‌నాథ్ గుర్తుచేసుకున్నారు. ప్రజలతో సులభంగా కలిసిపోయే అరుదైన సామర్థ్యం మోదీ సొంతమని ప్రశంసించారు. ఎంతటి సంక్లిష్ట సమస్యలనైనా సులువుగా పరిష్కరించగలరని, క్లిష్టమైన సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారని కొనియాడారు. అంతర్జాతీయ సమస్యలపై కూడా ప్రపంచ దేశాల నాయకులు మోదీ సలహాలు తీసుకుంటారని తెలిపారు. ఇందరు ప్రపంచ నాయకుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకున్న మరో ప్రధానిని తాను చూడలేదని అన్నారు.ఇటీవల పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రభుత్వం స్పందించిన తీరు, 'ఆపరేషన్ సిందూర్'కు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం మోదీ వ్యవహార శైలికి నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. 2013లో మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించే సమయంలో సీనియర్ నేత ఎల్.కె. అద్వానీని అగౌరవపరచలేదని, ఆనాడు దేశ ప్రజలే మోదీ నాయకత్వాన్ని కోరుకున్నారని ఆయన పేర్కొన్నారు.భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ లో కలవడం పై కీలక వ్యాఖ్యలు చేశారు.మొరాకోలో పర్యటిస్తున్న ఆయన అక్కడ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ఒక రోజు ఎటువంటి దాడి అవసరం లేకుండానే భారత్‌లో కలిసిపోతుందని నమ్మకంగా చెప్పారు. ప్రస్తుతం అక్కడ ప్రజలే స్వేచ్ఛ కోరుతున్నారని ఈ సందర్భంగా రక్షణ మంత్రి చెప్పుకొచ్చారు. ఐదు సంవత్సరాల క్రితం కూడా కాశ్మీర్ లోయలో జరిగిన ఒక ఆర్మీ కార్యక్రమంలో ఇదే విషయాన్ని తను అన్నానని గుర్తుచేశారు.అయితే పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం.. మే 7న జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత ప్రభుత్వం పీవోకేను తిరిగి తీసుకు వచ్చే "అవకాశాలు కోల్పోయింది" అని ప్రతిపక్ష పార్టీలు విమర్శించిన విషయం తెలిసిందే. కానీ రాజ్‌నాథ్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు పీఓకే తిరిగి భారత్‌లో కలిసే రోజు దూరంలో లేదన్న నమ్మకాన్ని బలపరిచాయి. రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తుతం రెండు రోజుల అధికారిక పర్యటనలో మొరాకోలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ కొత్త డిఫెన్స్ తయారీ యూనిట్‌ను ప్రారంభించనున్నారు.

# ఇదొక విప్లవాత్మకమైన అడుగు

'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు.అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు. అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు. 108 అంబులెన్స్ రాక శిశువు మృతి చెందటంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వీడియోతో సహా ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. "కుయ్.. కుయ్.. మూగబోతోంది.. ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరివేస్తోంది" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పాడేరు సమీపంలోని ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణీని ఆస్పత్రికి తరలించేందుకు 108 రాకపోవడంతో ఆటోను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరకు ఆటోలోనే ప్రసవం జరిగింది. వైద్యం అందక ఆటోలోనే శిశువు మరణించింది. వైఎస్సార్‌సీపీ హయాంలో అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్‌చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలన్న నిబంధన ఉంటే, దాన్ని అధిగమిస్తూ 12-14 నిమిషాల్లోనే చేరుకునేవి.గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, 16-17 నిమిషాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, దీన్నికూడా అధిగమిస్తూ 22.12 నిమిషాల్లోనే చేరుకుని 108లు సేవలందించాయి. మరి ఎందుకు ఇప్పుడు చేరుకోవడంలేదు?. ఫోన్ చేసినా ఎందుకు రావడంలేదు?. ప్రభుత్వం అన్నది పని చేస్తేనే కదా?. కలెక్షన్ల మీద తప్ప ప్రజల మీద ధ్యాస ఉంటేకదా?" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు.

టైమ్ వచ్చినప్పుడు అన్నీ వెల్లడిస్తా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ గ్రామంలోని గాజులరామారం సర్వే నంబర్ 307 లో సుమారు 275 ఇళ్లను కూల్చివేసి సుమారు 100 ఎకరాలు కబ్జాలు నుంచి కాపాడారు. ఇళ్లను కూల్చివేసిన విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నర్సిహ్మా బస్తీ, బాలయ్య బస్తీలలో పరిశీలించారు.వచ్చే నెల 6 వ తేదీ లోపు ఇక్కడ నివాసం ఉంటున్న పేదల ఇళ్లు ఖాళీ చేయాలని బెదిరింపులు చేయడం బాధాకరం అని అన్నారు. ఆ తేదీ లోపు ఇక్కడ నివాసం ఉంటున్న పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి హైడ్రా యాక్షన్ తీసుకుంటే తమకేమి అభ్యంతరం లేదని అన్నారు. మరోసారి పేదల ఇళ్లను కూల్చితే తానే స్వయంగా వచ్చి జేసీబీలకు అడ్డంగా కూర్చుంటానని బాధితులకు హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను తన కుటుంబం నుంచే దూరం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టనని ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆమె, ప్రసంగం సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. కొందరు నేతల తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

# బీహార్ ఎన్నికల ప్రచారంలోకి ప్రియాంక గాంధీ



ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా 26న తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. అధికార ఎన్డీయే కూటమికి కంచుకోటగా భావించే చంపారన్‌లోని మోతిహారిలో భారీ ర్యాలీతో ఆమె ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రియాంక నిర్వహించనున్న తొలి ర్యాలీ ఇదే కావడం గమనార్హం.ప్రియాంక ర్యాలీకి కేవలం రెండు రోజుల ముందు, అంటే బుధవారం పాట్నాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరగనుంది. ఈ కీలక భేటీకి పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ సహా పలువురు అగ్రనేతలు హాజరుకానున్నారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే, బీహార్ ఎన్నికల్లో ఎన్డీయేను గట్టిగా ఢీకొట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం పట్టుదలగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.ప్రస్తుతం బీహార్‌లోని ప్రతిపక్ష 'మహాఘట్‌బంధన్' కూటమిలో సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి అధికారానికి కొద్ది దూరంలో నిలిచిపోయింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పేలవ ప్రదర్శన కనబరచడమే కూటమి ఓటమికి ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అప్పుడు ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసి 75 సీట్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించగా, కాంగ్రెస్ మాత్రం 70 స్థానాల్లో పోటీ చేసి కేవలం 19 సీట్లతో సరిపెట్టుకుంది.గత అనుభవాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈసారి తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. మిత్రపక్షాలైన ముఖేశ్ సహానీకి చెందిన వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) వంటి చిన్న పార్టీలకు సీట్లు సర్దుబాటు చేసేందుకు కాంగ్రెస్ ఈసారి సుమారు 60 నుంచి 62 స్థానాల్లోనే పోటీ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఓటర్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ ఇటీవల రాష్ట్రంలో 14 రోజుల పాటు 1,300 కిలోమీటర్ల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించడం కూడా ఆ పార్టీ సన్నద్ధతకు అద్దం పడుతోంది.

# ఓఅండ్ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమ్మత్తులు చేపట్టాలి

**– అసెంబ్లీలో ప్రస్తావించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

**కావలి : గాయత్రి వార్తలు**
ఇరిగేషన్ కాలువలు సక్రమంగా లేక కావలి నియోజకవర్గ రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఓఅండ్ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమ్మత్తులు చేపట్టాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో తెలిపారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎండలో ఎండుతూ, వర్షంలో తడుస్తూ, చలిలో వణుకుతూ పంట పండిస్తున్నారని తెలిపారు. రాక్షస పాలన ముగిసిన తర్వాత రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, డ్యాములు నిండిపోయినా, కావలి నియోజకవర్గంలో రైతులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావలి నియోజకవర్గంలో 93 చెరువులు ఉన్నప్పటికీ, వాటి మరమ్మతులకు అవసరమైన ఓఅండ్ఎం నిధులు ఇప్పటివరకు కేటాయించలేదన్నారు. 67.93 కిలోమీటర్ల పొడవైన కావలి కాలువకు కూడా గత కొన్ని ఏళ్లుగా సంరక్షణ నిధులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులకు చిన్న బ్రీచ్‌లు వచ్చినా మరమ్మతులు చేయకపోవడంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని, రైతులు పంటలు వేసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రబీ సీజన్‌లో



పంటల సాగు ప్రమాదంలో పడకముందే, కావలి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవడానికి తక్షణం ఓఅండ్ఎం నిధులు మంజూరు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# జీఎస్టీ స్లాబ్ తగ్గింపుపై ప్రజలకు అవగాహన ర్యాలీ కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
శ్రీకాళహస్తి టౌన్, బేరివారి మండపం నుండి గాలిగోపురం వరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వర్తకులు, అభిమానులు పాల్గొని భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీ అనంతరం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరళీకృత జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజల జీవన సౌలభ్యాన్ని దృష్టిలో




పెట్టుకుని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయన్నారు. నిత్యావసర వస్తువులు, విద్యార్థుల వినియోగ వస్తువులపై 0%, 5%, 18% స్లాబులు, విలాస వస్తువులపై 40% పన్ను విధించడం ద్వారా కొనుగోలు శక్తి పెరుగుతుంది. మార్కెట్ పుంజుకుని దేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతమవుతుందన్నారు. అదేవిదంగా ఈ సంస్కరణలు ప్రజలకు ప్రాణవాయువులాంటిదని, అలాగే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనకు మార్గం సుగమమవుతుంది" అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బీడీ బాలాజీ, రాష్ట్ర సభ్యుల కంద్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, భాగీర్థి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, పూజారి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**
కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మరియు ఏ.పీ.ఐ.సీ.సీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో తడ టౌన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉమ్మడి రాష్ట్ర నీటిపారుదల శాఖ బోర్డు ఆఫ్ డైరెక్టర్ అర్జున గురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా సెక్రటరీ రాజేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజుద్దీన్ వారి సూచనల మేరకు ఓట్ చోర్ గద్దె ఛోడ్ నిరసన



కార్యక్రమం మంగళం వారం నిర్వహించారు . ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చి నటువంటి రాజ్యాంగ విరుద్ధంగా దొంగ ఓట్ల గెలుపుతో పరిపాలన చేస్తున్నారని రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజల ఓటు హక్కులను హరించి వేస్తున్నారని ఎన్నికల కమిషనర్ కి రాహుల్ గాంధీ మీడియా ముందర అనేక రాష్ట్రాలలో కొన్ని లక్షల దొంగ ఓట్లను సాక్షాధారాలతో మీడియా ముందర రాహుల్ గాంధీ బయటపెట్టిన ఇంతవరకు సమాధానం చెప్పలేదని చెప్పారు. భారత దేశ ప్రజల ముందు బయట పెట్టాలని దొంగ ఓట్లతో గద్దె ఎక్కిన నరేంద్ర మోడీ గద్దె దిగే వరకు మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు. నరేంద్ర మోడీ, ఓటు దొంగ గద్దె దిగు ఓట్ చోర్ గద్దె ఛోడ్ అను నివాదంతో నిరసన కార్యక్రమం చేపట్టి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని సంతకాలను పెట్టడం జరిగిందని తెలిపారు.

# 13 గంటలు వద్దు..8 గంటలే ముద్దు

**– సీఐటీయూ**

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:**
కార్మికులు, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని 13 గంటలుగా మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. 13 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయనీ, అందులో భాగంగానే అసెంబ్లీలో 8 గంటల పనిదినాన్ని 13 గంటలుగా నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహమయ్యాయనడానికి ఇదే ఉదాహరణ అని తెలిపారు. మహిళలను రాత్రి షిఫ్టుల్లో సైతం పనిచేయించుకోవచ్చనీ, వీరికీ 13 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. అధికారానికి ముందు ఒకలా, అధికారంలో మరోలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 13 గంటల పని




విధానంపై కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపశమహరించుకోకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ప్రాంతీయ కార్యదర్శి గురునాధం, గంధం మణి, కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

**కావలి : గాయత్రి వార్తలు**
ఘనస్వాగతం పలికిన కావలి నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు ,కార్యకర్తలు మరియు అభిమానులు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మీద అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో కావలిలోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత



వెంకట రామిరెడ్డి మరియు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం అభివృద్ధి ని మరిచి అక్రమ కేసులు మీద దృష్టి పెట్టడం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు..లేని కేసును సృష్టించి మాజీ ఎమ్మెల్యే మీద హత్యాయత్నం కేసు పెట్టడం మరియు ఈ కేసులో ఎటువంటి సంబంధం లేని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని మరియు బెంగుళూరులోని వారి కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయడం చాలా దారుణం అని వారు మాట్లాడారు..రాబోయే రోజులు గుర్తు పెట్టుకొని కూటమి సర్కార్ నడుచుకోవాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి గురవుటాం ఖాయమని మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడటం జరిగింది.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా దసరా ఉత్సవం

**శ్రీకాళహస్తి,గాయత్రీ వార్తలు:**
**(రిపోర్టర్ – మద్దిమడుగు మునిరత్నం)**
శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధి నందుగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో దసరా ఉత్సవం విద్యార్థులు, మాతాజీలు కమిటీసభ్యుల అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం పిల్లలు కోలాటం మరియు



అమ్మవారి వేషధారణలతో, నృత్యాల తో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు చాగణం భక్తవత్సలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పాఠశాలలో పిల్లలకు మన పండుగలు, సంప్రదాయాల గురించిన అవగాహన కలుగజేయాలన్నారు. పిల్లల దైవభక్తి,గురుభక్తి,దేశ భక్తి కలిగి ఉండాలన్నారు. సమితి కార్యదర్శి మంగిరెడ్డి మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన తగ్గుతుందని, పాఠశాల స్థాయి నుండి అహగాహన కలిగించాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు:**
**(రిపోర్టర్ – మద్దిమడుగు మునిరత్నం)**
తొట్టంబేడు మండలం, లింగమ నాయుడు పల్లె గ్రామానికి చెందిన కె. శివకుమార్ గారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 4,76,000/- చెక్కును ఈ రోజు బొజ్జల రిషితా రెడ్డి




గారు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, తాము ఎదుర్కొంటున్న కష్టసమయంలో ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజల అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బొజ్జల రిషితా రెడ్డి గారు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ, సహాయం అవసరమున్న ప్రతి కుటుంబం వెంటే ఉండడం ముఖ్యమంత్రి గారి లక్ష్యం. లింగమ నాయుడు పల్లె గ్రామానికి చెందిన కుటుంబానికి ఈరోజు అందజేసిన చెక్కు కూడా ఆ సంకల్పానికి నిదర్శనం" అని తెలిపారు.

# గుడుంబా స్థావరాల పై మెరుపు దాడులు.



కుక్కునూరు మండలం.ది 23.09.2025వ తేదీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏలూరు వారి సంయుక్త ఆదేశాల మేరకు, జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల కుకునూరు మండలంలోని వేలేరు గ్రామ శివర్లో వున్న అటవీ ప్రాంతం లో సారాయి తయారీ కి సిద్ధముగా వున్న 100 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినమని, ఈ బెల్లపు ఊటలకు సంబంధించిన వ్యక్తుల గురించి దర్యాప్తు చేస్తునమని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఇంచార్జ ఇన్స్పెక్టర్ ఎస్ఎన్ఎస్ సుబ్రహ్మణ్యం గారు తెలియజేశారు. ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రము ల సరిహద్దులో అక్రమంగా నాటు సారాయి రవాణా నిర్మూలన కై ఎక్సైజ్ పోలీస్ జంగారెడ్డిగూడెం మరియు కుక్కునూరు పోలీస్ వారు సంయుక్తంగా టెంపరరీ చెక్ పోస్ట్ ను త్వరలో ఏర్పాటు చేస్తునమని ఎక్సైజ్ ఇంచార్జ ఇన్స్పెక్టర్ ఎస్ఎన్ఎస్ సుబ్రమణ్యం గారు తెలియజేశారు.



**కుక్కునూరు పాత రామాలయంసెంటర్ నందు గల ట్రాన్స్ ఫార్మర్ పూర్తి గా చెట్లు తో చుట్టూకూపోయి వుంది. వర్షం పడిన ప్రతి సారీ. ఆ చుట్టూ ప్రక్కల కరంట్ పాస్ అవుతుంది. ప్రతి శుక్రవారం. ట్రీ కటింగ్ అని ఉదయం 9నుండి మధ్యనం 2గంటల వరకు కరెంట్ కట్టిగ్ చేస్తున్నా. అధికారులు.?**



# మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు

యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్టు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.



## మోడీ స్ఫూర్తిదాయక నేత - జాన్వీకపూర్

భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.



# బేబీబంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.



## నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా

# కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి


'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు



నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు

# ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా

అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఒపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్ మై షో తో పాటు- డిస్ట్రిక్ట్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.



## ఆ సినిమా ట్రైలర్ ఫేక్..

# ఏఐ వీడియోపై అక్షయ్ కుమార్ పోస్ట్

ఏఐ వచ్చాక ఏది నిజమో.. ఏది ఫేక్ వీడియోనో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. తాజాగా బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్షయ్ కుమార్‌కు సంబంధించిన ఓ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఆయన స్వయంగా స్పందించారు. ఆ ట్రైలర్‌ను నమ్మొద్దంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు."నేను మహర్షి వాల్మీకి పాత్రలో ఓ సినిమాలో చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈమేరకు ట్రైలర్ కూడా యూట్యూబ్‌లో వైరల్‌గా మారింది. అది ఏఐతో చేసిన ఫేక్ వీడియో. అలాంటి వాటిని నమ్మకండి. అన్నిటికంటే దారుణమైన విషయం ఏంటంటే.. కొన్ని వార్తా ఛానల్స్ కూడా ఆ వీడియోలు నిజం అనుకొని ఆ ప్రాజెక్ట్ గురించి వార్తలు రాసేశారు. కనీసం రాసేముందు అవి నిజమా, మార్ఫింగ్ చేసినవా అని చూసుకోలేదు. ప్రస్తుతం ఏఐ వీడియోలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. నిజమైన వాటికంటే అవే ఎక్కువ వేగంగా వైరల్ అవుతున్నాయి. దీన్ని అందరూ గమనించాలని అభ్యర్థిస్తున్నాను. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాన్ని పరిశీలించాలని కోరుతున్నా. వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని ఎక్స్ వేదికగా అక్షయ్ పోస్ట్ పెట్టారు.కాంతార షూటింగ్.. 4 సార్లు చనిపోయి ఉండేవాడిని: రిషబ్ శెట్టి తాజాగా అక్షయ్ 'జాలీ ఎల్‌ఎల్‌బీ 3'తో పలకరించారు. సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకున్న 'జాలీ ఎల్‌ఎల్‌బీ' ఫ్రాంచైజీలో వచ్చిన మూడో చిత్రమిది. ఈ కోర్ట్‌రూమ్ డ్రామాకు సుభాశ్‌కపూర్ దర్శకత్వం వహించగా అక్షయ్‌కుమార్, అర్షద్ వార్సి ప్రధాన పాత్రల్లో నటించారు.

## పవన్, చిరు కాంబోలో మూవీ

# రామ్‌గోపాల్ వర్మ ఆసక్తిక పోస్ట్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని



రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.